# నీరు పొలంలో ఎక్కువ నిల్వ ఉంటే మిరపకు విల్ట్ తెగులు..!

- డ్రిప్ ఇరిగేషన్ ద్వారా విల్ట్ తెగులును అరికట్టవచ్చు
- అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి
- శాస్త్రవేత్తలతో కలిసి పాల్తూరు, ఉండబండలో మిరప పంట పరిశీలన



విల్ట్ తెగులు సోకిన మిరప పంటను పరిశీలిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, డిసెంబరు 11 ప్రభాతవార్త**

నీరు పొలంలో ఎక్కువగా నిల్వ ఉన్నా, అధిక వర్షాలు కురినపుడు నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోయినా, పంట మార్పిడి జరుగపోయినా మిరప పంటకు విల్ట్ తెగులు వ్యాప్తి జరుగుతోందని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంట పండిస్తే తెగులును అరికట్టవచ్చని జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి అన్నారు. గురువారం ఆమె రేకులకుంట హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తలు రమణ, దినేష్, ఉద్యాన ఏడీ దేవానంద్, హెచ్‌వో యామినితో కలిసి నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం పాల్తూరు, ఉండబండ గ్రామాల్లో విల్ట్ తెగులు సోకిన మిరప పంటను పరిశీలించారు. అనంతరం రైతులకు మిరప పంట సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి మాట్లాడుతూ విల్ట్ తెగులు సోకిన మిరప పంటలో స్కెలోరోటియం కలర్ రాట్‌ను గమనించడం జరిగిందన్నారు. పశువుల ఎరువును ట్రైకోడెర్మాతో కలిపి పొలంలో వేసుకోవాలని లేదా హెక్సాకోనజోల్, లేదా ప్రొపికోనజోల్ 1 మిల్లీలీటరు మందును లీటరు నీటితో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. వైరస్ సోకిన మొక్కలను గమనించి ఎప్పటికప్పుడు తొలగించి నాశనం చేయాలన్నారు. సిఫార్సు చేసిన మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని సూచించారు. పొలంలో పసుపు రంగోలి అట్టలను 8 నుంచి 10 ఎకరానికి పెట్టుకుంటే తెల్లదోమను అరికట్టవచ్చన్నారు. 5శాతం వేప గింజల కషాయాన్ని లేదా అజారిరాక్టిన్ 10,000 పీపీఎం లీటరు నీటికి 1 ఎంఎల్ చొప్పున కలిపి పిచికారి చేస్తే వైరస్‌ని వ్యాప్తి చేస్తే రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చన్నారు. నల్లతామర పురుగు నివారణకు బ్లాప్లనిలైడ్ 300 గ్రాములు లైట్‌ను ఎకరానికి లేదా ఫ్లక్సమేటమైడ్ 10ఈసీ ఎకరానికి 160ఎంఎల్ లేదా ఫిప్రోనిల్ 80శాతం డబ్ల్యుజీ ఎకరానికి 40 గ్రాములు లేదా ఫిప్రోనిల్ 5శాతం ఎకరాకు 400ఎంఎల్ పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో శ్రీరామ స్టోర్స్ వారిచే విశేష పూజలు

**అమరాపురం డిసెంబర్ 11 ప్రభాతవార్త**



అయ్యప్ప స్వామికి విశేష పూజలు దృశ్యం

మండల కేంద్రం లోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు గురువారం శ్రీరామ స్టోర్స్ యజమాని తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు కేంకెర తమ్మ రాయప్ప కుటుంబ సభ్యులచే విశేష పూజా కార్యక్రమాలు మరియు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి అభిషేకం అర్చనలతో పాటు విశేష పూజా కార్యక్రమాలను రంగురంగుల పూలతో స్వామివారి దేవాలయంలో అలంకరణ చేసి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలాదీక్షలో ఉన్న అయ్యప్ప స్వాముల వారికి పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు మరియు విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. అదేవిధంగా ఈనాటి కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీరామ స్టోర్స్ యజమాని కెంకెర తమ్మరాయప్ప దంపతులను ఆలయ అర్చకులు ఆశీర్వదించారు.

# ప్రధాన కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నాగరాజు



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న నాగరాజు

**మడకశిర డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ శిక్షణ కార్యక్రమం మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్. రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శుల శిక్షణా తరగతులలో కల్లుమర్రి నాగరాజు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అయిన తర్వాత నాఅనుభవాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని తెలియజేశానని చరవాణి ద్వారా తెలిపారు.

# తాడిమర్రి కేజీబీవీ తనిఖీ నిర్వహించిన ఏపీసీ దేవరాజు

**తాడిమర్రి డిసెంబర్ 11 (ప్రభాతవార్త)**



నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని తనిఖీ చేస్తున్న దేవరాజు

మండల పరిధిలో కేజీబీవీ స్కూల్ ను ఏపీసి దేవరాజు ఆకస్మిక తనికి చేశారు. స్కూల్ లో నిర్వహిస్తున్న నవోదు పుస్తకాలు, మెనూ, వంటగది, తరగతి గది, బాత్రూమ్స్ అన్ని తనిఖీ చేశారు. నూతనంగా నిర్మిస్తున్న అదనపు వసతి గృహాలను పరిశీలించారు. త్వరలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ వారికి పబ్లిక్ ఎగ్జామ్స్ ఉండటం వలన అందరు బాగా చదువుకునేలా ప్రోత్సహించి 100 శాంతం ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. తర్వాత సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి అందరు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించి స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలి అని సూచించారు. అన్ని అంశాలపై సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ కన్వీనర్ గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత దృష్ట్యా మరమ్మతులు చేపట్టాలి



ఎంఈఓకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

మండలంలోని పాఠశాలలు, హాస్టల్ భవనాలను విద్యార్థుల భద్రత, శ్రేయస్సు దృష్ట్యా తక్షణం మరమ్మతులు చేపట్టాలని వైఎస్ఆర్‌సిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు చాలా పాఠశాలల భవనాలు దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలని గురువారం మండల విద్యాశాఖ అధికారి రవినాయక్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్రాన్‌నాసిర్, సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, మధుబాబు, షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్సీ కృషితో అతి పెద్ద సోలార్ ప్లాంట్ కంపెనీలు

మడకశిరలో రూ 8500 కోట్ల పెట్టుబడితో గ్రీన్ ఎనర్జీ కంపెనీ సమాచార శాఖ మంత్రి

**మడకశిర టౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఫైల్ ఫోటో

మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృషితో పెద్ద సౌర్య సోలార్ ప్రాజెక్టులు రావడం మడకశిర ప్రజలకు ఓవరం లాంటిదని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి లకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మడకశిర ప్రాంతంలో రూ 8,500 కోట్ల పెట్టుబడితో చింతా గ్రీన్ ఎనర్జీ కంపెనీ 2,125 మెగా వట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని ఏర్పాటు చేయనున్నట్లు ఆచార శాఖ మంత్రి పార్థసారథి గురువారం అమరావతిలో ప్రకటించారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పే స్వామిల కృషితో మడకశిర కు అతిపెద్ద సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రయత్నించి సాధించడం జరిగింది ఈ కంపెనీ ద్వారా 5800 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంది ఈ కంపెనీ గుడిబండ మడకశిర ప్రాంతాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తిని ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కృషితో ఈ కంపెనీ ఇక్కడ సోలార్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడిందని కావున వారికి టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మాతా శిశు మరణాల పై సమీక్ష సమావేశం

**శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యము) డిసెంబర్ 11 ప్రభాతవార్త:**



మాతా శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యాలు



శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం అధ్యక్షతన గురువారం జిల్లా కేంద్రంలో మాతా శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత త్రైమాసికంలో చోటుచేసుకున్న ఒక మాతృ మరణం, 13 శిశు మరణాలపై ఈ సమావేశంలో విశదంగా పరిశీలించారు. సమీక్షలో సంబంధిత వైద్యాధికారులు తల్లి గర్భం ధరించిన నాటి నుండి ప్రసవానంతర దశ వరకు జరిగే సమస్యలు, మాతృ మరణానికి దారితీసే పరిస్థితులపై వివరణాత్మకంగా వివరించారు. సరైన సమయంలో తగిన చర్యలు తీసుకున్నట్లయితే మరణాలను నివారించే అవకాశాలపై కమిటీ సూచనలు చేసింది. అలాగే ఆరోగ్య కార్యకర్తలు, ఆశా, అంగన్వాడి సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనల్లో గర్భిణులకు మధుమేహం, అధిక రక్తపోటు వంటి ప్రమాదకర సమస్యలపై అవగాహన కల్పించి, తప్పనిసరిగా పరీక్షలు చేయించాలని సూచించారు. చిన్నపిల్లల వైద్యులు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన ప్రతి గర్భిణికి ఆరోగ్య విద్య బోధన, ప్రసవానంతరం బిడ్డకు పాలిచ్చే విధానం, పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి స్పష్టమైన సూచనలు చేయాలని తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే ఉచిత పరీక్షలను తప్పక వినియోగించుకోవాలని, ఐరన్ సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఫైరోజా బేగం మాట్లాడుతూ "జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదు – జన్మించిన ఏ శిశువు మరణించకూడదు" అన్న నినాదాన్ని పాటిస్తూ, సిబ్బంది అందరూ తమ తమ స్థాయిలో అత్యవసర సేవలను బాధ్యతగా అందించాలని ఆదేశించారు. సమీక్ష కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఎంఓ డాక్టర్‌నాగేంద్ర నాయక్, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ కె.సురేష్‌బాబు, పుట్టపర్తి జిల్లా ఉపాధి వైద్య అధికారి డాక్టర్ సునీల్ కుమార్, డిపిహెచ్ఎన్ఓ వీరమ్మ, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సాయి కుమార్, ప్రసూతి నిపుణులు అస్తరున్నిసా పాల్గొన్నారు.

# ప్రభుత్వ లేఔట్ పరిశీలించిన ఆర్‌డిఓ ఆనంద కుమార్

**పరిగి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



గృహాలను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ ఆనంద కుమార్

సత్యసాయి జిల్లా పరిగి మండల కొడిగేనాహళ్లి గ్రామంలోని పద్మశాయి పాఠశాల సమీపంలో గల ప్రభుత్వ లేఔట్ ను మండల అధికారులతో కలసి పర్యవేక్షించారు లేఔట్ లో పూర్తి అయ్యిన గృహాలను మరియు అర్ధతరంగా నిలిచిపోయిన మరియుగృహ నిర్మాణం చేపట్టని గృహాలను పరిశీలించి , లబ్ధి దారులను స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు తీసుకు రావాలని తెలియజేస్తూ మౌళిక వసతుల సమస్యలపై కూడా ఆరా తీశారు ఈ కార్యక్రమం లో మండల తాహసిల్దార్ హసీనా సుల్తానా, హౌసింగ్ ఏఈ సునీత తదితర అధికారులు పాల్గొన్నారు.

# ధాతృత్వం చాటుకున్న హిందూపురం పాత్రికేయులు

**పరిగి డిసెంబర్ 11(ప్రభాత వార్త):**



నగదు అందజేస్తున్న పాత్రికేయులు

పరిగి మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన బి.గోపాల్ కు ఇద్దరు కుమార్తెలు తల్లితండ్రులను ఇద్దర్నీ కోల్పోయి అనాథలైన ఆ ఇద్దరు ఆడపిల్లలకు ఒక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో హిందూపురం ప్రెస్ క్లబ్ విలేకరులు తమ వంతు సహాయం అందించాలనే సదుద్దేశంతో 46 మంది పాత్రికేయులు రూ.61,000 వేలు నగదు ఆడబిడ్డల ఉన్నత చదువు కోసం అందించడం జరిగింది. ఇందులో పెద్దమ్మాయి బైపీసీ మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించింది. చదువులో రాణిస్తున్న ఆ అమ్మాయిలకు పాత్రికేయులు భరోసా కల్పిస్తూ భవిష్యత్తులో పిల్లల ఉన్నత చదువుకు ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని భరోసా కల్పించారు.

# ప్రభుత్వ రాయితీలు అందుతున్నాయా..?

దీపం, ఉజ్వల యోజన గ్యాస్ పథకాలపై ఆరాదీసిన జాయింట్ కలెక్టర్ మోర్యా భరద్వాజ్

**ధర్మవరం రూరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**




లబ్ధిదారుల వివరాలు తెలుసుకుంటున్న జెసి మోర్య భరద్వాజ్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందిస్తున్న దీపం ఉజ్వల యోజన గ్యాస్ పథకం సక్రమంగా రాయితీలు అందుతున్నాయా..? అని జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. గురువారం ధర్మవరం మండల పరిధిలోని పోతుకుంట గ్రామంలో దీపం గ్యాస్ పథకము ఉజ్వల యోజన గ్యాస్ పథకం పై నలుగురు లబ్ధిదారుల వద్ద వెళ్లి ఆరాదీశారు. హెచ్.పీ గ్యాస్ గోవింద చౌదరి డీలర్కు సంబంధించినటువంటి పలు పథకాలను వారు స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పరిశీలించారు. వినియోగదారులకు గ్యాస్ సక్రమంగాసరఫరాచేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి కరపత్రాల ద్వారా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టి చెన్నకేశవ నాయుడు, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య బోధనలో... కేంద్రీయ విద్యాలయం భేష్

పాలసముద్రం పాఠశాలను సందర్శించిన డి.ఇ.ఓ

**గోరంట్ల డిసెంబర్ 11 ప్రభాతవార్త**



రికార్డులను పరిశీలిస్తున్న డివైఈవో.



విద్యార్థులతో మాట్లాడుతున్న డివైఇఓ.

మండలంలోని పాలసముద్రం వద్దగల కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని జిల్లా విద్యా అధికారి శ్రీ జాన్ రెడ్డప్ప , జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీగౌస్ బాషా తో కలిసి కేంద్రియ విద్యాలయ (కే.వి.) పాలసముద్రం పాఠశాలను గురువారం సందర్శించారు. సందర్శనలో డి.ఇ.ఓ పాఠశాల అకడమిక్ కార్యక్రమాలను పరిశీలించి, ఫౌండేషనల్ లీటరసీ అండ్ నూమెస్రీ మరియు నిపుణ్ భారత్ కార్యక్రమాల అమలు విధానాన్ని వివరంగా చూశారు. ప్రాథమిక విభాగంలోని విద్యార్థుల సామర్థ్యాభివృద్ధికి పాఠశాల తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీ బి.కృష్ణరావు నాయకత్వాన్ని అభినందిస్తూ సన్మానం చెయ్యడం జరిగినది, అలాగే ఉపాధ్యాయుల సేవాభావాన్ని డి.ఇ.ఓ ప్రశంసించారు. కేవలం ఐదు నెలలలోనే పాఠశాల అన్ని రంగాల్లో మంచి పురోగతి సాధించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పాఠశాలలో నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు మరియు ఒక నాటికను ప్రదర్శించగా, అధికారులు వీటిని ఎంతో అభినందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని, నాణ్యమైన విద్య అందించడం అత్యంత ముఖ్యమని డి.ఇ.ఓ పేర్కొన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధి పై అవగాహన



ర్యాలీ నిర్వహించిన దృశ్యం

**రొళ్ల డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా, వైద్యాధికారి డాక్టర్ శివానంద ఆధ్వర్యంలో గురువారం రోళ్ల మండలం రత్నగిరిలో స్క్రబ్ టైఫస్ వ్యాధి పై అవగాహన కల్పించారు. రత్నగిరి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్ల మాట్లాడుతూ.. ఈవ్యాధి చిగ్గర్ మైట్ అనే క్రిమి కాటుద్వారా వ్యాపిస్తుందన్నారు. ఈక్రిమి గడ్డివాములు ,పొలాలు, పొదలు, పశువులపాకలు, వ్యవసాయ క్షేత్రాలలో ఆవాసం ఉండునని, వీటిలో పనిచేయు వారికి ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉంటుందన్నారు. వీటిలో పనిచేయు వారు తగినజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి సోకదన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, చికిత్స ద్వారా నయం జరుగుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలక్ష్మి ,ఆరోగ్య కార్యకర్తలు పవన్, వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు నారాయణప్ప లక్ష్మీపతి మహేశ్ బాబు,ఏ న్ మ్ లు, ఎం ఎల్ హెచ్ పీ లు మరియు ఆషాలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి..!

**ధర్మవరం రూరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**



ధర్మవరం పట్టణంలో చౌడమ్మకు స్క్రబ్ టైఫస్ సోకినట్టు గుర్తించిన వైద్యులు

ధర్మవరం పట్టణంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి శాంతినగర్కు చెందిన 78 సంవత్సరాల చౌడమ్మకు సోకిందని ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ జితేంద్రనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌడమ్మ ఈనెల నాలుగవ తేదీ జ్వరము వాంతులు కాళ్ల నొప్పులతో ప్రభుత్వాసుపత్రికి చేరిందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిషన్ చేసిన తర్వాత అనుమానంతో ఈ నెల 8వ తేదీ రాపిడ్ టెస్ట్ చేయగా పాజిటివ్ వచ్చిందని తెలిపారు. ఆ టెస్ట్ వివరాలను అనంతపురం మెడికల్ కళాశాలకు శాంపుల్ పంపడం జరిగిందన్నారు. తరువాత పదవ తేదీ పాజిటివ్లో స్క్రబ్ టైఫాన్ వ్యాధిగా గుర్తించడం జరిగిందన్నారు, ప్రభుత్వ వైద్యులు చౌడమ్మకు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని, తెలిపారు. ఈ వ్యాధి ఒక చిన్న పురుగు కాటువల్ల వచ్చే కుట్టడం వల్ల ఇన్ఫెక్షన్ అవుతుందన్నారు. ఇది సాధారణంగా పొలాలు గడ్డి పొదలు, పశువుల కాటిల్ల వంటి ప్రాంతాలలో అధికంగా ఉంటుందని తెలిపారు. కాటు వేసిన చోట నల్ల మచ్చ ఏర్పడుతుందని, దీనివల్ల తీవ్ర జ్వరం వస్తుందని తెలిపారు. ఐదు రోజుల కంటే ఎక్కువ జ్వరం రావడం శరీరంపై నల్ల మచ్చ రావడం తలనొప్పి శరీర నొప్పులు శ్వాసలో ఇబ్బంది బలహీనత లాంటివి లక్షణాలు అని తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఎవరికైనా బాగుపడితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందించుకోవాలని తెలిపారు. డాక్టర్ ఇచ్చే డాక్సీసైక్లిన్ లేదా అజీత్రోమైసిన్ మందులతో పూర్తిగా నయం అవుతుంది అని తెలిపారు. జ్వరం ఎక్కువ రోజులు ఉన్నవారు తక్షణం వైద్యుని సంప్రదించాలని తెలిపారు.

# సామాజిక సేవతోనే ప్రతి ఒక్కరికీ జీవితానికి సార్థకత

- కొత్తచెరువులో హజరత్ మస్తాన్ వలి దర్గా ముతవల్లి మాణిక్యం బాబా ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

**కొత్త చెరువు, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మాజీ మంత్రి, ముతు వల్లి మాణిక్యం బాబా

ప్రతి మనిషి జీవితంలో ఎంతో కొంత సమాజ అభివృద్ధికి తోడ్పాటునిస్తూ పేదలకు ఆర్థిక సహాయం అందజేస్తే మనిషి జీవితానికి సార్థకత లభిస్తుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలకేంద్రంలోని వక్ఫ్‌బోర్డు నుంచి కొత్తచెరువు మస్తాన్ వలి దర్గా ముతవల్లి మాణిక్యం బాబా ఆధ్వర్యంలో గురువారం 100మంది పేదముస్లిం మైనార్టీ వితంతు ఒంటరి మహిళలకు ఏర్పాటుచేసిన నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంకిమాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సంపాదించిన దాంట్లో కొంతపేదలకు ఆర్థిక సహాయం అందిస్తే ఆ కుటుంబాలకు పుణ్య ఫలాలు లభిస్తాయని పేర్కొన్నారు. కొత్తచెరువులో మస్తాన్ వలి దర్గా ముతవల్లి మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా అంతమంది పేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు ఆయన్ను ప్రత్యేకంగా మాజీ మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింల పక్షపాతి అని కొనియాడారు. 2014నుంచి2017వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హిందువులైన తనకు రాష్ట్రమైనార్టీశాఖ బాధ్యతలు అప్పగించారని, అందుకు (అల్లా )దేవుడు కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని మాజీమంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి పేర్కొన్నారు. తాను మైనార్టీ మంత్రిగా పుట్టపర్తి నియోజకవర్గం లో నీ పుట్టపర్తిలో రూ. 2కోట్లతో షాదిఖానా నిర్మాణంబుక్కపట్నంలో షాదీఖానా నిర్మాణం, కొత్తచెరువులో షాదీఖానా నల్లమాడ ఓడిచెరువు తదితర మండలాల్లో షాదీ కానాల నిర్మాణంతోపాటు మసీదుల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. అనంతరం వందమంది వితంతు ఒంటరి మహిళలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా నిత్యాసం సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముసవల్లి మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా టిడిపి సీనియర్ నాయకులు సాలక గారి శ్రీనివాసులు పట్టణ కన్వీనర్ రాష్ట్ర వడ్డెర్ల డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు మండల టిడిపి కన్వీనర్ రామకృష్ణ మైనార్టీ నాయకులు సైకిల్ బాబా బద్వేలు మోలాలి సాబ్ జేజు షఫీ షర్ఫుద్దీన్, భాస్కర్, హర్ష, చికెన్ షాపు బాషా , పలువురు ముస్లింలతోపాటు కూటమి పార్టీలకు చెందిన టిడిపి,బిజెపి జనసేనకార్యకర్తలు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్ వద్ద ధర్నా



ఆర్టీసి బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**గుంతకల్లు, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసి బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సరైన సమయానికి బస్సు సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీంతో పాఠశాలలకు సమయానికి హాజరు కాలేకపోతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగా, జయరాం, శ్రీకాంత్, లోకేష్, సుమన్, తిమ్మరాజు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల దుకాణాలు తొలగింపు

**గుత్తి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



దుకాణాలను తొలగిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీలో రోజు రోజుకి పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రధాన కూడళ్లలో రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించే ప్రక్రియను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ జబ్బార్‌మియా మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న దుకాణాలను చిరు వ్యాపారస్తులే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో "పచ్చ"ని రోడ్లు... ఇదే మంత్రి సవిత లక్ష్యం

- ఖాజాపురంలో రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ
- టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు

**గోరంట్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



భూమి పూజ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు

గోరంట్ల మండల వ్యాప్తంగా మారుమూల పల్లెల్లో సైతం మట్టి రోడ్లు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మంత్రి సవితమ్మ ప్రత్యేక చొరవ తీసుకొని నిధుల మంజూరుకు కృషిచేసి పల్లె పల్లెలో పచ్చని రోడ్లలా మారుతున్నాయని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి అభిప్రాయపడ్డారు. మండలంలోని ఖాజాపురం గ్రామంలో గురువారం ఎన్ఆర్‌జిఎస్ కింద మంజూరైన 10 లక్షల నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి కన్వీనర్ బాలకృష్ణచౌదరితో పాటు టిడిపి మండల నాయకులు నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు జీనం నరేష్, ఎంపిడిఒ కమలాబాయి, మాజీ వైస్ ఎంపిపి చింత భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గంగాధర, గోరంట్ల సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, కన్నారెడ్డి, ప్రభాకర్, మాజీ సర్పంచు నారాయణస్వామి, తదితరుల సమక్షంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన 18 నెలలలోపే కేవలం గోరంట్ల మండలంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

05ATP11_05ATP11.qxd 12-12-2025 AM 12:07 Page 1



# అసలైన ముద్దాయిలను శిక్షించాలని వైఎస్ సునీత పోరాటంలో నిజం తెలుస్తుంది

## సునితమ్మ ఒంటరి పోరాటానికి మనస్ఫూర్తిగా అభినందనలు

## - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మాజీ మంత్రి వివేకా హత్యకేసులో అసలైన ముద్దాయిని శిక్షించాలని ఆయన కుమార్తె వైఎస్ సునీత చేస్తున్న పోరాటంలో నిజం గెలుస్తుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ.. వైఎస్.వివేకా హత్యలో మానవ సంబంధాలను మృగాలకంటే వైఎస్.జగన్ హీనంగా చూశాడని, అసలైన ముద్దాయిలను శిక్షించాలని ఆమె పోరాటం చేస్తూ ఎమ్మెల్యేలకు ఉత్తరాలు రాసిన విషయాన్ని గుర్తు చేశారు.

వివేకా హత్యకు సంబంధించి 30 రోజుల్లోపు దర్యాప్తు పూర్తి చేయాలని న్యాయస్థానం ఉత్తర్వులు వెలువడే వరకు కుమార్తెగా అక్కడే ఉండి న్యాయం, కోసం ధర్మం కోసం ఆమె చేస్తున్న పోరాటం అభినందనీయమన్నారు. వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సొంత బాబాయ్ హత్యకు ఉపయోగించిన కదిరి గొడ్డలి నిరంతరం వెంటాడుతోఓందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వైఎస్ సునీతకు మద్దతుగా కదిరి నియోజకవర్గం నుంచి ర్యాలీలు, సంతకాలు, కొవ్వొత్తుల ర్యాలీలు చేపడుతామన్నారు. సొంత చెల్లికి న్యాయం చేయాలని సంతకాలు సేకరించి జగన్‌కు పంపుతామన్నారు. వైఎస్.జగన్ తలపెట్టిన కోటి సంతకాలు అన్ని కూడా ఫోర్జరీ సంతకాలు అని తీవ్ర స్థాయిలో ఎమ్మెల్యే విమర్శించారు. వైఎస్.సునీ తమ్మ చేస్తున్న ఒంటరి పోరాటానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.


ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# చోరీ ఘటనపై విచారణ మొదలు పెట్టిన దేవాదాయ శాఖ అధికారులు

కదిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండల పరిధిలోని ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో విధులు నిరన్వహించే ఈఓ మురళీ కృష్ణ భక్తులు సమర్పించిన కానుకలు చోరీ చేసిన ఘటనపై గురువారం దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. విచారణ నిమిత్తం దేవాదాయశాఖ డిప్యూటీకమిషనర్ గురుప్రసాద్ ఆధ్వర్యంలో ఆరు మంది కమిటీ సభ్యులను నియమించింది. ఆలయ కార్యాలయంలో పని చేసిన ఈఓ, సిబ్బందిని అర్చకులు గ్రామస్తులను ప్రాథమికంగా అధికారులు విచారించారు. ఆలయంలోని అమ్మవారికి సంబంధించిన నగదు, నగలు, తదితర అంశాలపై అధికారులు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈఓ మురళీ కృష్ణ గంగమ్మ ఆలయంతోపాటు నల్లచెరువు మండలంలోని పాలపాటి ఆంజినేయస్వామి ఆలయానికి ఈఓగా విధులు నిర్వహిస్తున్నారు. మురళీకృష్ణ బాధ్యతలుచేపట్టినప్పటి నుంచి రెండు ఆలయాల్లో వచ్చిన ఆదాయం భక్తులు సమర్పించిన కానుకల వివరాలను పూర్తి స్థాయిలో విచారిస్తు న్నారు. ఆలయంలో ఉండా ల్సిన రికార్డులను తన నివా సంలో ఈఓ ఉంచుకున్నారు. అంతేకాక బ్యాంకు ఖాతాలను పూర్తి స్థాయిలో విచారించి ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా లోతుగా సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్ స్పష్టం చేశారు.


ఆలయంలో విచారణ చేస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

# తాడిపత్రిలో జె.సి ప్రభాకర్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన టిడిపి నాయకులు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

భుజానికి శస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకున్న అనంతరం శుక్రవారం తాడిపత్రికి విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డికి టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ నుండి తాడిపత్రికి జె.సి ప్రభాకర్‌రెడ్డి వస్తున్నాడన్న విషయం తెలుసుకొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు గుత్తి సమీపంలోని టోల్ ప్లాజా వద్దకు పెద్దఎత్తున తరలివెళ్లారు. అక్కడి నుంచి దాదాపు 100 వాహనాల్లో భారీ కన్వాయితో బయలుదేరారు. అనంతరం పట్టణ సమీపంలోని పెన్నానది ఒడ్డున వెలసిన శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనను శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు.


శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకుంటున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి


చింతలరాయున్ని దర్శించుకుంటున్న జె.సి

# యల్లనూరులో కన్నుల పండువగా గంగమ్మతల్లి జాతర

యల్లనూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలో వెలసిన గంగమ్మతల్లి జాతరను గురువారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ముందుగా గంగమ్మతల్లికి ఉదయం అర్చకులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. గంగమ్మతల్లికి మాజీ సర్పంచు కొత్తమిద్దె ఓబులేసు సతీమణి ఇందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసిపి శింగనమల ఇన్‌చార్జ్ శైలజానాథ్ దంపతులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ భోగతి నారాయణరెడ్డి, జెడ్పిటిసి భోగతి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాతిదూలం పోటీలను వారు ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.


గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం


జాతరలో పాల్గొన్న శైలజానాథ్, భోగతి ప్రతాప్‌రెడ్డి, తదితరులు

# అమరవీరుల కుటుంబసభ్యులకు ఆత్మీయ సన్మానం

పుట్లూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల సందర్భంగా అనంతపురం నగరంలోని లలిత కళాపరిషత్‌లో గురువారం అమరవీరుల కుటుంబసభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షతవహించగా ముఖ్యఅతిథులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ, జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డిలు హాజరయ్యారు. ఇందులో భాగంగా పుట్లూరు మండలం చింతకుంట గ్రామానికి చెందిన అమరవీరులు దేవర నాగన్న, దేవర నాగరాజు, అరకట వేముల గ్రామానికి చెందిన అమరవీరుడు అశుత్తమ్మ గారి పెద్ద కొండయ్య కుటుంబ సభ్యులకు ఆత్మీయ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దయ్య, మండల సహాయ కార్యదర్శులు పెద్దిరాజు, బాలు, డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు పెద్దన్న, చేతి వృత్తిదారుల మండల అధ్యక్షులు ఓబులపతి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు వెంకటశివ, నడిపి నారాయణ, నారాయణ, పెద్దక్క, నారాయణమ్మ, ఓబులమ్మ, బాలరంగప్ప, వంశీ, రమేష్, దేవర వీర, కంబగిరి, తదితరులు పాల్గొన్నారు.


అమరవీరుల కుటుంబసభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

# ఘనంగా కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## భూమిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలి కుటుంబసభ్యులు,నాయకులు.

అనంతపురం రూరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ, యూత్ లీడర్ అయినా భూమి రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, నాయకులు సమక్షంలో ఘనంగానిర్వహించిఆయుఆ రోగ్యాలతో నూరేళ్ళు జీవించాలని అయన కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం కురుకుంట మాజీ ఎంపీటీసీ, యూత్ లీడర్ భూమి రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు, వైస్సార్సీపీ నాయకులు వారి నివాసంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. భూమి రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలువురు నాయకులు కుటుంబ సభ్యులు, పుష్పగుచ్చాలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను రూరల్ మండలంలోనివైకాపా నాయకులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తుకోవడం. జరిగిందన్నారు. ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్నారులకు పొంచి ఉన్న ప్రమాదం

అమడగూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని చీకరేవుల పల్లి పంచాయతీ ఏ.రెడ్డివారిపల్లి గ్రామంలో ఉన్న పాడుబడిన భవనంలో విషపురుగులు చేరుకోవడం వలన 10 అడుగుల దూరంలో ఉన్న ఎంఆర్‌సి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీంతో పంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని పిల్లల తల్లిదండ్రులు చెప్పిన లెక్కచేయడం లేదంటున్నారు. దీంతో పసి పిల్లలను పాఠశాలకు పంపడానికి భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే విషపురుగుల బయటికి రావడంతో దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ముళ్లపొదలను తొలగించాలని చుట్టుపక్కల ఉన్నటువంటి చిన్న పిల్లల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.


పాఠశాలకు వెళుతున్న చిన్నారులు

# గ్రామాల్లో కూలీలందరికి ఉపాధి పనులు కల్పించాలి

కూడేరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూడేరు మండలంలోని ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని గురువారం ఏపీఓ పోలేరయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ.. కూడేరు మండలంలోని అన్ని గ్రామాలలో అడిగిన వారందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని, ఉపాధి హామీ పనులు చేసినా ఇప్పటివరకు వ్యవసాయ కూలీలకు బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని, ఉపాధి హామీ పనుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని పనిముట్లు, గడ్డపార, పార, గంప ఇవ్వాలని వంద రోజులు పూర్తి అయిన వారికి అదనంగా యాభై రోజులు పనులు కల్పించాలని, ఉపాధి హామీ పనులలో వస్తున్న మార్పులు పైన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్ కరీం సాబ్,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఏపీఓ కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## - మరొకరికి తీవ్రగాయాలు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం వెంకటరెడ్డిపల్లి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు వ్యక్తి మృతి చెందగా మరొక వ్యక్తికి తీవ్రగాయా లయ్యాయని సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం రామాపురం గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు చిన్నపిల్లలతో కలిసి మోటర్‌సైకిల్‌పై వెళుతుండగా వెంకటరెడ్డిపల్లి గ్రామం వద్ద సిమెంట్ లారీ ప్రమాదవశాత్తు బైకును ఢీకొంది. ఈ సంఘ టనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తికి గాయాలయ్యాయి. చిన్నపిల్లలకు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం 108లో తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.


ప్రమాదంలో మృతి చెందిన దృశ్యం

# వాహనాల తనిఖీ


వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

అమడగూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

అమడగూరు మండలం కర్ణాటక సరిహద్దులోని బిల్లూరు - అమడుగూరు రహదారిలో గురువారం పాతిపాలెం ఎస్ఐ సయ్య ద్ ఆన్సర్ వాహనా లు తనిఖీ చేపట్టారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ మాట్లాడుతూ కర్ణాట క, ఆంధ్రా మధ్య తిరిగే వాహనదారులు ఆర్‌సిలు, ఇన్సూరెన్స్ కలిగి వుండా లన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించాలన్నారు. శుక్రవారం నుండి హెల్మెట్ లేనియెడల 500 రూపాయల జరిమానా, డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనదారులకు పదివేల రూపాయలు జరిమానా, ఇన్సూరెన్స్ లేని ఎడల 1000 రూపాయలు జరిమానాతో పాటు శిక్షలు ఉంటాయ న్నారు. వాహనదారులు మద్యం సేవించి విచ్చలవిడిగా వాహనాలను నడపరాదని అలాంటి వారిపై కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నంజుండశర్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పోరేషన్ ప్రతిపక్ష నాయకుడిగా శుక్రవారం బాధ్యతను చేపట్టనున్న టి.శ్రీనివాస్ మోత్కర్.

బళ్లారి డిసెంబర్ 11 ప్రభాతవార్త:

టి. శ్రీనివాస్ మోత్కర్ మాట్లాడుతూ బళ్లారి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 12122025, శుక్రవారం ఉదయం 10:00 గంటలకు, కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపక్ష నాయకుడిగా నేను నా బాధ్యతను స్వీకరిస్తున్నాను కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . మరియు బళ్లారి మున్సిపల్ కార్పొరేషన్ కొత్త ప్రతిపక్ష నాయకుడిగా నాకు బాధ్యతలు అప్పగించిన మా పార్టీ పెద్దలకు, మాజీ మంత్రి మరియు గంగావతి ఎమ్మెల్యే జి. జనార్థన్ రెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ వై.ఎం. సతీష్, మాజీ మంత్రి బి.శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే మరియు మా గురువులైన జి. సోమశేఖర్ రెడ్డి , మరియు మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులందరికీ, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు అనిల్ నాయుడుకు, జి. వెంకటరమణ మరియు నా తోటి బంధువులు మరియు స్నేహితులు, నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మీ ఆశీస్సులు మరియు శుభాకాంక్షలు ఎల్లప్పుడూ నాపై ఉండాలి అన్నారు.

# పల్స్‌పోలియోపై శిక్షణ



పల్స్‌పోలియోపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమడగూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

అమడగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆసుపత్రి సిబ్బందికి, ఐసిడిఎస్ సిబ్బందికి వైద్యాధికారి డాక్టర్ అపర్ణ శిక్షణ ఇచ్చారు. ఈనెల 21వ తేదీన పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమం ఉంటు ందని, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి, 5 సంవత్సరాల వయ సు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. మరలా 22, 23 తేదీలలో ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. మండల వ్యాప్తంగా 46 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. 05 వయసు గల పిల్లలు, మండల వ్యాప్తంగా 2948 మంది ఉన్నట్లు వారందరికీ పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. స్థానిక బస్ స్టాండ్ ప్రాంతంలో ట్రాన్సిట్ పాయింట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు తమ బాధ్యతగా పిల్లలను పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఫక్రుద్దీన్, సూపర్ వైజర్లు ఇర్ఫాన్‌బాషా, నాగమ్మ, కార్తీక్‌రెడ్డి, చాంద్, అనిల్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అఖండ 2 అద్భుతం బాలకృష్ణ నటన అమోఘం

## ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణి శ్రీ వెల్లడి




అఖండ 2 సినిమా చూసి బయటకు వచ్చిన పాత్రికేయులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఏలు ఎం.ఎస్.రాజు, బండారు శ్రావణి శ్రీ

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)

సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 సినిమా అద్భుతంగా ఉందని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి అభిప్రాయపడ్డారు.. సినిమాలో బాలకృష్ణ నటన, డైలాగులు బాగున్నాయని వారి అభిప్రాయపడ్డారు.

గురువారం రాత్రి అనంతపురం నగరంలో పాత్రికేయులు, టిడిపి అభిమానులతో కలిసి ఆఖండ 2 సినిమా ఇద్దరు ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు ఒక థియేటర్లో సినిమా చూశారు. సినిమాను చూసిన తర్వాత ఇప్పుడు ఎమ్మెల్యేలు పై విధంగా అభిప్రాయపడ్డారు.

# అంగన్వాడీ కార్యకర్తల ధర్నాను జయప్రదం చేయండి

నార్పల, డిసెంబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర పిలుపు మేరకు సిఐటియు అనుసంధానంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిసెంబర్ 12వ తారీకు కలెక్ట్ ఆఫీసు దగ్గర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నార్పల ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి డొక్క శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా డొక్కా శ్రీదేవి మాట్లాడుతూ .. మండల ప్రాజెక్టులో ఉన్న 164 అంగన్వాడి సెంటర్లను డోర్ లాక్ చేసి అంగన్వాడీ కార్యకర్తలు, మినీ కార్యకర్తలు, మరియు సహాయకులు అందరం కలిసి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ధర్నా చేస్తామన్నారు. దయచేసి అంగన్వాడి కార్యకర్తలు అందరూ ఈ ధర్నా లో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కమిటీ నిర్ణయించిందన్నారు.

# నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

యల్లనూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజనేయులు తెలిపారు. ప్రజల నుంచి నేరుగా ఎమ్మెల్యే సమస్యలపై వినతులను స్వీకరిస్తారన్నారు. ఇందుకు గాను మండలంలోని ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యలను ప్రజాదర్బార్‌లో తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎండిఓ

గాండ్లపెంట,డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సచివాలయాన్ని మరియు వేపరాల పంచాయతీ సచివాలయాన్ని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ తనిఖీ చేశారు ఈ సందర్భంగా సరైన సమయంలో సచివాలయానికి వచ్చి విధులు నిర్వహించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజా సమస్యల వెంటనే పరిష్కరించాలని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకెళ్లాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సిబ్బందికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# అయ్యప్పస్వాములకు ముస్లిం సోదరుడు అన్నదానం


అయ్యప్పస్వాములకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యల్లనూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోడుమూర్తికి వెళ్ళేదారిలో ఉన్న శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో గురుస్వామి గురునారాయణ ఆధ్వర్యంలో 70 మంది అయ్యప్ప స్వాములు మాలధారణ ధరించారు. వారందరికీ గురువారం కడియం హబిబుల్లా బిక్ష ఏర్పాటు చేశారు. కులమతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు కడియం హబిబుల్లా.

# విజయనగరం శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో జాబ్ సెల్ ఇంప్లిమెంటేషన్ వర్క్‌షాప్.

బళ్లారి డిసెంబర్ 11 ప్రభాతవార్త:

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సరిగ్గా ఉపయోగించడం ద్వారా వారి జీవితాలకు రూపశిల్పులుగా మారవచ్చని బెంగళూరు ఇండియా 4 ఐఏఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.సి. శ్రీనివాస్ అన్నారు. విజయ నగరం శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యా లయంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సభ భవన్‌లో ప్లేస్‌మెంట్ సెల్ అధికారులు మరియు విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల విద్యార్థులు నిర్వహించిన రెండు రోజుల ఖిజాబ్ సెల్ యొక్క ప్రాముఖ్యత మరియు జాబ్ సెల్ అమలుఖి కార్యక్రమంలో మాట్లాడారు. విజయనగరం శ్రీకృష్ణదేవ రాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం మునిరాజు ఈ కార్యక్ర మానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఐఏఎస్,కే ఏ ఎస్, బ్యాంకింగ్ పరీక్షలు మరియు ఉపాధికి సన్నద్ధతపై విద్యార్థులకు మార్గదర్శకత్వం అవసరమని అన్నారు. ఉద్యోగ అవకాశాలను పొందడానికి విద్యార్థులు విషయ నిపుణులతో చర్చలు, ఉపన్యాసాలు మరియు సెమినార్ల ద్వారా ప్రయోజనం పొందాలని అన్నారు. ఇండియా4ఐఏఎస్ సిబ్బంది నాగరాజు, యూనివర్సిటీ జాబ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సునీల్ ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు, కళాశాల లెక్చరర్లు మరియు 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.



# మాజీ సిఎం జగన్‌ను కలిసిన కోన సాయిరెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గురువారం వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ కోన సాయిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. వైఎస్ ఆర్‌సిపి స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీగా తనను నియమించినందుకు కోన సాయిరెడ్డి ధన్యవాదాలు తెలిపి అలాగే ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.


వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న కోన సాయిరెడ్డి

